

వినతిపత్రం అందజేస్తున్న తుడుందెబ్బ నాయకులు

## తొండ్యాల లక్ష్మీపురంను జీపీగా ప్రకటించాలి

**మంత్రి సీతక్కకు వినతి పత్రం**

మంగపేట, డిసెంబర్ 9 : మండలంలోని తొండ్యాల లక్ష్మీపురాన్ని గ్రామ పంచాయతీగా ప్రకటించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. ఈ గ్రామాన్ని 9 కిలో మీటర్ల దూరంలో ఉన్న కొత్తూరుమొట్లగూడెంలో కలపడం వల్ల పాలనా వ్యవస్థ మందగించిందన్నారు. అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందని, జీపీగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే రాజుపేటను మండలంగా చేయాలని మరో వినతిపత్రం ఇచ్చినట్లు తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కబ్బాక శ్రావణ్ కుమార్ తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర్క యాదగిరి, గంట సత్యం, చందా మహేశ్, యాప అశోక్, చింత కృష్ణ, మల్లెల రాము, గొంది నాగేశ్వరరావు, సిద్దబోయిన సర్వేశ్ తదితరులున్నారు.

**జూనియర్ కాలేజీ కోసం..**

వెంకటాపురం (నూగూరు) : మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మంత్రి సీతక్కకు తుడుందెబ్బ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. జూనియర్ కళాశాల లేక పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని మంత్రికి నాయకులు వివరించారు. ఈ విషయమై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

ములుగు రూరల్, డిసెంబర్ 9 : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మాలోత్ రాజు కోరారు. సీతక్కకు మంత్రి పదవి వచ్చిన సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆ శాఖ ఉద్యోగులు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ములుగు ప్రాంతం నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పదవి చేపట్టిన సీతక్క మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా అదే శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో గోల్కొండ సురేశ్, రామయ్య, శ్రీనివాస్, సురేశ్, రఘు, భాస్కర్, సమ్మయ్య, కవిత, మంజుల, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వరికోతలు

హార్వెస్టర్‌తో జరుగుతున్న వరికోత పనులు

- యంత్రాల సాయంతో పనులు
- బిజీ బిజీగా అన్నదాతలు





ధాన్యాన్ని కల్లాల్లో ఆరబోసిన రైతులు

వాజేడు, డిసెంబర్ 9 : మండలంలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. జగన్నాధపురం, కాసారం, ప్రగళ్లపల్లి, కొప్పుసూరు, మొరుమూరు, ఆర్‌గుంటపల్లి, గుమ్మడిదొడ్డి, చెరుకూరు, అరుణాచలపురం తదితర గ్రామాల్లో పంట కోతకు రావడంతో యంత్రాల (హార్వెస్టర్) సాయంతో పనులు కొనసాగిస్తున్నారు. కొంతమంది రైతులు పంట నూర్పిడి చేసిన అనంతరం కల్లాల్లో ధాన్యం ఆరబోస్తున్నారు. మరికొందరు నేరుగా ట్రాక్టర్లతో ఇళ్లకు తరలిస్తున్నారు. యంత్రాల సాయంతో పంట కోయడం వల్ల ధాన్యం నేరుగా ఇంటికి చేరుతున్నదని, లేకపోతే వరికోసి, కుప్ప పెట్టి, కల్లం పనులు చేస్తే చాలా ఇబ్బందులుంటాయని రైతులు తెలిపారు. మండలంలో కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవడం వల్ల దళారులకు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోవాల్సి వస్తున్నదని రైతులు వాపోతున్నారు.


## కూచిపూడి నృత్య తరగతులు ప్రారంభం

ములుగు రూరల్, డిసెంబర్ 9 : జిల్లా కేంద్రంలో నాట్యాచార్యులు ముడుంబా మధుబాబు ఆధ్వర్యంలో శనివారం కూచిపూడి నృత్య తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూచిపూడి నాట్యం చిన్నారుల్లో సృజనాత్మకను పెంపొందించడానికి దోహదపడుతుందని తెలిపారు. భారతీయ కళలు, సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు.



ప్రార్థన చేస్తున్న చిన్నారులు


కార్యక్రమంలో గంద్రకోట కుమార్, సతీశ్, దిలీప్, దేవేందర్, చిన్నారులు పాల్గొన్నారు.



మంగపేట : ప్రధాన రహదారిని కమ్మేసిన పొగమంచు. లైట్ వేసుకొని వెళ్తున్న వాహనదారుడు..

## పల్లెలను కమ్మేసిన పొగమంచు

మంగపేట/వాజేడు, డిసెంబర్ 9 : శీతాకాలం ఆగమనంతో మంగపేట, వాజేడు మండలాల్లోని పల్లెలను పొగమంచు కమ్మేసింది. దట్టంగా మంచు అలుముకోవడంతో ఉదయం ఐదుగంటల నుంచి 10 గంటల వరకు సూర్యుడు కనిపించలేదు. పొగమంచు వల్ల రోడ్లపై వాహనదారులు లైట్లు వేసుకొని తక్కువ వేగంతో ప్రయాణించడం కనిపించింది. కోత దశకు వచ్చిన వరి పొలాలపై మంచు దుప్పటిలా కప్పేయడంతో ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించింది.



వాజేడు: ప్రగళ్లపల్లి ప్రధాన రహదారిపై పొగమంచు కారణంగా లైట్లు వేసుకొని వెళ్తున్న వాహనాలు

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

- కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహణ
- కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేసిన శ్రేణులు

ములుగు రూరల్, డిసెంబర్ 9 : జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద శనివారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ కేక్ కట్ చేసి కార్యకర్తలు, నాయకులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అహ్మద్‌పాషా, ఎంపీటీసీ మావురపు తిరుపతిరెడ్డి, నాయకులు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, బానోత్ రవిచందర్, వంగ రవియాదవ్, చాంద్‌పాషా, చింతనిప్పుల భిక్షపతి, షకీల్‌పాషా, జయపాల్‌రెడ్డి, శ్రీను, భరత్, రాజు, ప్రకాష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

**మంగపేటలో..**

మంగపేట : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు మైల జయరాంరెడ్డి ఆధ్వర్యంలో శనివారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దంశెట్టి శ్రీనివాస్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యనయ్య, జిల్లా సెక్రటరీలు తుడి భగవాన్ రెడ్డి, మసిరెడ్డి వెంకట్ రెడ్డి, నాగేంద్రబాబు, దీకొండ కాంతారావు, పెద్ది నరసింహారావు, మహబూబ్ ఖాన్, కోడెల నరేశ్, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**వెంకటాపురం (నూగూరు)లో..**

వెంకటాపురం (నూగూరు) : మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పాయం రమణ, చిడెం మోహన్‌రావు, సయ్యద్ హుస్సేన్, కొండపర్తి సీతాదేవి, గార్లపాటి రవి, చిడెం శివ, బాలసాని వేణు, జల్లిగంపల కళాధర్, మద్దుకూరి ప్రసాద్, చిట్టెం వాసు తదితరులు పాల్గొన్నారు.

**గోవిందరావుపేటలో..**

గోవిందరావుపేట : కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అడ్‌హక్ కమిటీ కన్వీనర్ రసపుత్ సీతారాంనాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాగేందర్, జెట్టి సోమయ్య, శేఖర్, లావుడ్య లక్ష్మీ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

**కన్నాయిగూడెంలో..**

కన్నాయిగూడెం : మండల కేంద్రంలో ఎంపీపీ జనగాం సమ్మక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శనివారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు అఫ్సర్‌పాషా, జడ్పీటీసీ నామ చందు, మండల ఇన్‌చార్జి జాడి రాంబాబులతో కలిసి ఆమె కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో యూత్ నాయకులు పాల్గొన్నారు.



ములుగు రూరల్ : కేక్ కట్ చేస్తున్న అశోక్, నాయకులు



వెంకటాపురం (నూగూరు) : జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

## కేసుల ఎత్తివేతపై ఉద్యమకారుల హర్షం

తాడ్వాయి/మంగపేట, డిసెంబర్ 9 : ఉద్యమకారులపై కేసులు ఎత్తివేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షుడు పత్తి గోపాల్‌రెడ్డితో పాటు మంగపేట మండల ఉద్యమ కారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు శనివారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో కేసుల పాలైన వారికి ఉపశమనం ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. దీంతో పాటు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని ప్రకటించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఆర్థికంగా నష్టపోయిన ఉద్యమకారులకు పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన అన్ని సంక్షేమ పథకాలను అమలుచేయాలన్నారు. సమావేశంలో సలెందర్, పాక సాంబయ్య, లక్ష్మయ్య, చంద్రయ్య, రామయ్య, శివయ్య, అరుణ్‌కుమార్, శ్రావణ్, జైపాల్‌రెడ్డి, పప్పు వెంకట రెడ్డి, గాదె శ్రీనివాసాచారి, కుంట ఏడుకొండలు, గూడా వాసుదేవ మూర్తి, చీకుర్తి సుధాకర్, కాటూరి సుగుణ, యాదండ్ల రాజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.